స్తుంది. రేపు పేపర్లో పెద్ద పెద్ద అక్షరాల్తో ఈ వార్త ప్రముఖంగా ప్రచురింపబడుతుంది. పోలీసుల అసమర్థత గురించి వీలైతే మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ. తరువాత అన్ని వార్తల్లాగే ఇదీ చప్పబడిపోతుంది. స్వామి స్విస్ అకౌంట్‌లో కోటి రూపాయిలు క్రెడిట్.

ఆఖరి పోరాటం!

డబ్బున్నవాడిని డబ్బు లేనివాళ్ళు అందరూ కలిసి ఎదుర్కోవటం! ఏ రంగస్థలం మీద చూసినా, ఏ నాటకం చూసినా ఇదే థీమ్. చివరికి విప్లకారుడయిన హీరోనో, రేప్ చేయబడిన హీరోయినో స్టేజి మీద ఉపన్యాసం ఇస్తూ మరణించటంతో సమాప్తం. మరుసటి రోజు అదే స్టేజి మీద మరో ఆఖరి పోరాటం. అదే ఆఖరు అనుకుంటూ ఎన్నో...ఎన్నెన్నో పోరాటాలు.

పరమేశ్వరం ఆ గుడ్డని చూస్తూ లోపలికి ప్రవేశించాడు. లోపల ఎన్నో ఆలోచనలు...రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రభావం చాలా లోతుగా పాతుకుపోయి వుంది. మరో పది సంవత్సరాల వరకూ దాన్ని తొలగించటం కష్టం. ఆ స్థానాన్నించి ఆయన్ని ఎవరూ కదపలేరన్నది నిర్వివాదాంశం. ఆ పరిస్థితుల్లో స్వామి దగ్గరకి ఒక ఆఫర్ వచ్చింది.

ముఖ్యమంత్రిని గద్దె దింపితే కోటి రూపాయిలు!!! చాలా రహస్యంగా సంప్రదింపులు జరిగాయి.

ఇచ్చేవారి పేరు గోప్యంగా వుంచబడింది!

స్వామిలో గొప్పతనం అదే. ఎవరికి ఎంత వరకూ తెలియజెయ్యాలో అంతవరకే చెప్తాడు. ఈ వ్యవహారంలో మొదటి మెట్టు సూర్యారావు అనే మంత్రిని చంపటం. దీనికీ, ముఖ్యమంత్రి పదవి దిగటానికీ సంబంధం ఏమిటో స్వామికీ, పరమేశ్వరానికీ మాత్రమే తెలుసు.

మినిష్టర్ సూర్యారావుని చంపే ప్రయత్నం చేసే బాధ్యత రామ్‌లాల్‌ది.

ఆ సమయంలో అక్కడే దూరంగా వుండి, ఏదైనా గొడవ జరిగితే కోర్టు నుంచి తమ వాళ్ళని బయటకు తీసుకొచ్చే బాధ్యత పరమేశ్వరంది.

ఇలా ఎవరి బాధ్యతలు వారికి అప్పజెప్పాడు స్వామి.

ఇక్కడ రామ్‌లాల్ గురించి కొంచెం చెప్పాలి. ఒక పరుగు పందెం క్రీడాకారుడు-రోజూ పరుగుని ఎలా ప్రాక్టీసు చేస్తాడో, ఒక డాన్సరు రోజూ నాట్యాన్ని ఎలా ప్రాక్టీసు చేస్తుందో-అతడు క్రైమ్‌ని అలా ప్రాక్టీసు చేస్తాడు. డబ్బు కోసం కాదు. ఆ ప్రాక్టీసు లేకపోతే తోచదు. ఒక రోజు ఎవరూ దొరక్కపోతే పనివాడిని పిలిచి బల్ల మీద చేతులు పెట్టమంటాడు.

"హాపేజ్ సినిమా చూసావా?"

వాడు వణుకుతూ "లేదు బాబూ" అంటాడు.

"నేను నిన్నే చూసాను" అంటూ రెండు లేడీ ఫింగర్స్ (బెండకాయలు) వాడి ఫింగర్స్ పక్కనే పెట్టి కత్తి తీసుకుంటాడు. "...చెప్పు. బెండకాయలు తెగ్గోస్తావా-నీ వేళ్ళు తెగ్గోస్తావా? అందులో విలన్ ఇలాగే అడుగుతాడు."

వాడు దాదాపు ఏడుస్తాడు. జవాబు చెప్పాలి. లేకపోతే పీకే తెగుతుంది. "నా వేళ్ళు తెగ్గోస్తారు బాబూ-"

బెండకాయలు తెగుతాయి. "నీకు నిజం చెప్పటం కూడా చేతకాదురా. పోనీ అని వదిలేసా. ఈసారి నిజం చెప్పకపోతే నిజంగానే వేళ్ళు తెగ్గోస్తాను. చెప్పు. ఈసారి దేన్ని తెగ్గోస్తాను?"

"బెండకాయల్ని బాబూ"

ఛాప్...ఛాప్...ఛాప్... వేళ్ళు ముక్కలు ముక్కలుగా తెగుతాయి. వాడి ఆక్రోశాల మధ్య. "అబద్ధం చెప్పావు. అందుకే వేళ్ళు తెగాయి. నా తప్పు కాదురా" అని నవ్వుతూ పోతాడు. అట్లాంటి క్రిమినల్ రామ్‌లాల్! రాత్రికి రాత్రి ఒక ఊరుని ఖాళీ చేయించగలడు. జాతీయ కార్మిక సంఘాల్లో నాలుగు ఇతడి ఆధ్వర్యంలోనే వున్నాయి. పదిమంది అనుచరుల్ని వెంటేసుకుని అతడేదైనా నియోజకవర్గానికి వెళ్తే అక్కడ అతడు కోరుకున్న వ్యక్తి ఎమ్మెల్యే అవవలసిందే! అతడేదైనా సమ్మె తలపెడితే, మళ్ళీ "దయ"తో అతడు ఒప్పుకునే వరకూ ఆ రాష్ట్రం పెరలైజ్ అవ్వవలసిందే. అతడు స్వయంగా హత్యలు చేసే స్టేజి దాటి పోయి చాలా రోజులైంది. పాత కేసులు చూసుకోవటానికి పరమేశ్వరం ఎలాగూ వున్నాడు.

అన్నీ కలిపి ఒక్క మాటలో చెప్పాలంటే-

భారత సైన్యం దగ్గిర వున్న ఆయుధాలకన్నా అధునాతనమైనవి అనంతానంతస్వామి దగ్గర వున్నాయి. వాటి రక్షణ, వాటిని వుపయోగించేదీ-రామ్‌లాల్! ఆ వింగ్ కమాండర్!!

మినిష్టర్ సూర్యారావుని చంపటం రామ్‌లాల్‌కి పెద్ద సమస్య కాదు. తన నలుగురు అనుచరుల్నీ నాలుగు స్థానాల్లో వుంచాడు. మినిష్టర్ సూర్యారావు మీద A-3 ఆయుధం పేలుస్తాడు. థియేటర్‌లో అతడి చుట్టూ నాలుగు వరుసల్లో వాళ్ళ అనుచరులే వుంటారు. ఆయుధం పేలగానే A-3ని కవర్ చేసేస్తారు. ఆ అయోమయం నుంచి పోలీసులు, ప్రజలు తేరుకునే లోపులే హంతకుడు బయటకు వచ్చేస్తాడు. ఒకవేళ A-3 పేల్చిన దానివల్ల సూర్యారావు మరణించకపోతే వెంటనే వరుసగా A-1, A-4లు పేలుస్తారు.

A-2 మాత్రం వీళ్ళతో కలువకుండా విడిగా వుంటాడు.

రామ్‌లాల్ అతడికి ప్రత్యేకమయిన సూచన్లు కొన్ని ఇచ్చాడు. స్టేజ్ వెనుక నుంచి ఈ ఆపరేషన్ అంతా అతడు చూసి ఏదైనా పరిస్థితి విషమిస్తే-రంగంలోకి ప్రవేశించాలి.

అతడు నెమ్మదిగా రంగస్థలం వెనక్కి బయల్దేరాడు.

ఆ జనంలోనే కలిసిపోయి దాదాపు వంద మంది సి.బి.ఐ. ఆఫీసర్లు వున్నారు. ఎలాగో ఒక టెర్రరిస్ట్‌ని పట్టుకోవాలి. మొత్తం అంతా బయటకు లాగొచ్చు. ఇంతకన్నా మంచి అవకాశం రాదు. అయితే ఇదంతా మంత్రికి ఏ మాత్రం అపాయం లేకుండా జరగాలి.

డిప్యూటీ కమీషనర్ మనసులో పరమేశ్వరమే కదుల్తున్నాడు.

ఆడిటోరియంలో రామ్‌లాల్ వున్నాడు. పరమేశ్వరం వున్నాడు. ఇది సులభమయిన ప్లాన్ అయి వుండదు. ఏదో జరగబోతూంది.

## కొలమెదాటని కథ

దుక్కమామ్మగారి మనవరాలు పెద్ద మనిషయింది. అమ్మాయి నాన్నగారు రాజారావుగారు కమర్షియల్ టాక్సు ఆఫీసరు. ఇంక చెప్పేదేముంది? మా వాడకట్టంతా హడావుడి. బంధువులకి, స్నేహితులకి సరిపడా వారంపాటు ఏకంగా సత్రాన్నే మాట్లాడారు. విందులు, వినోదాలు, ఆర్భాటాలు - ఓహ్! ఏర్పాట్లన్నీ అద్భుతంగా జరిగాయి. ప్రపంచంలో ఏ అమ్మాయి 'పెద్ద మనిషి' ఉత్సవానికి ఇంత ఘనంగా ఏర్పాట్లు జరిగి వుండవు. నభూతో నభవిష్యతి అన్న విధంగా వారం రోజులపాటు జరిగిన ఆ పేరంట మహోత్సవ కార్యక్రమంలో "మా అమ్మాయి పెద్ద మనిషయిన సందర్భంగా" అని

## పెద్ద మనిషి

చెక్కించిన స్టీలు గ్లాసులు, పళ్ళాలు, కుంకుమ భరిణలు మా వాడకట్టు ఆడంగులందరికీ ముట్టాయి. నిజం చెప్పాలంటే ఆ అమ్మాయి పుణ్యమా అని నేను కూడా ప్రతిరోజూ చిమ్మిరుండలు, లడ్డూలు, జాంగ్రీలు అనేకం తిన్నాను. శ్రీ రాజారావుగారు మరో పది రోజులు ఈ ఉత్సవ కార్యక్రమం జరిపితే బాగుండేదని పించింది. ఇలా ఓ పది రోజులు తిరిగాయో లేదో మళ్ళీ మా వాడకట్టంతా హడావుడి. మళ్ళీ ఎవరైనా పెద్ద మనిషయ్యారేమో అని ఆశపడ్డాను. తీరా చూద్దును కదా



శ్రీ రాజారావుగారు పెద్ద మొత్తాలలో లంచాలు తీసుకుని ఆస్తులు పెంచేసుకుంటున్నారన్న ఆరోపణతో అవినీతి నిరోధక శాఖవారు రెడ్ హేండెడ్‌గా పట్టుకున్నారు. ఆయన ఉద్యోగం హుళక్కి అని గుసగుసలు. ఇన్ని రోజులు ఉత్సవాన్ని ఘనంగా జరిపించిన శ్రీ రాజారావుగారు అరెస్టు కావడం నాకు బోల్డు జాలి తెప్పించింది. అయితే అంత జాలిలోను ఓ బుల్లి అనుమానం —

ఇంతకీ శ్రీ రాజారావుగారా, వాళ్ళమ్మాయా — ఎవరు "పెద్ద మనిషి?"

—జి హెచ్. ఫణిమోహన్